## యువత శక్తి సామర్థ్యాలను వెలికి తీయడానికె దోస్తి మీట్




మిగతా 4 లో.

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 24 మే, 2024 | పేజీలు : 04

# గోదావరిఖని మెడికల్‌కళాశాల కాంట్రాక్టర్‌పై హత్యా నేరం కేసు నమోదు చేయాలి

- ☞ నిర్మాణం చేపడుతున్న స్థలాల్లో ఎలాంటి భద్రత లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్
- ☞ కార్మికుల, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా కాంట్రాక్టర్ మరియు ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి
- ☞ డిహెచ్‌పిఎస్ నాయకులు డిమాండ్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో నిర్మాణం చేపడుతున్న మేడికల్ కళశాల కాంట్రాక్టర్ ఎలాంటి రక్షణ లేకుండా నిర్మాణం చేస్తున్న తరుణంలో బుధవారం రోజున ఒక వ్యక్తి గోతిలో పడి మృతి చెందడం బాధాకరం అని, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు నిర్మాణం చేపడుతున్న స్థలాన్ని పర్యవేక్షించి కాంట్రాక్టర్ పై హత్యా నేరం కేసు నమోదు చేయాలని డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కందుకూరి రాజా రత్నం,రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్ లు డిమాండ్ చేశారు. అనంతరం మద్దెల దినేష్, రాజా రత్నం లు మాట్లాడుతూ మెడికల్ కళాశాల కాంట్రాక్టర్ ఒక నియంతలాగా వ్యవహరిస్తూ మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతున్న తరుణంలో ఇప్పటికీ ఇద్దరు బిల్డింగ్ పై పడి మృత్యువాత పడ్డారని, ఒకరికి గాయాలయ్యాయని గుట్టు చప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకురావడం, ప్రమాదాలు జరిగితే మూడో కంటికి తెలియకుండా రాత్రికి రాత్రే వారి రాస్ట్రాలకు (స్వస్థలాలకు) పంపిస్తున్నారని, కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా సరైన పనిముట్లు ఇవ్వకుండా కాంట్రాక్టర్ శ్రమదోపిడి చేస్తూ, ఇబ్బందులకు గురిచేస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వీరికి నిరంతరం లేబర్ అధికారులు ప్రిన్సిపల్ అండగా నిలుస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నూతన బిల్డింగ్ ఏర్పాటు కోసం నిర్మాణ పనులు జరుగుతున్న తరుణంలో అతిపెద్ద భారీ గోతి తీయడంతో గోదావరిఖనికి చెందిన విఠల్ నగర్ ప్రాంతానికి చెందిన రావుల విజయ్ అనే వ్యక్తి గోతిలో పడి మృత్యువాత పడ్డారని అది కేవలం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే అని, మృతుడు నిరుపేద కుటుంబానికి చెందినవాడని కనీసం నష్ట పరిహారం కూడా చెల్లించకుండా మాకు సంబంధం లేదని నిర్లక్ష్య సమాధానాలు చెప్తూ చేతులు దులుపుకున్నారని కాంట్రాక్టర్, లేబర్ అధికారులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ పై హత్య నేరం కేస్ నమోదు చేయాలని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారుఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్మాణం చేపట్టడంతో అటు సిబ్బందికి ఇటురోగులకు, విజిటర్స్కు ఇబ్బందులే కాకుండా భారి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని వచ్చేది వర్షాకాలం కాబట్టి వర్షపు నీరుతో దారి స్పష్టంగా కనిపించక పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ అడ్డదిడ్డంగా వేయడం ముఖ్యంగా ఇనుప రాడ్లు ప్రమాద సంకేతలుగా ఉన్నాయని, నిర్మాణం కూడా దాదాపు 15 ఫీట్ల పైన లోతు నుండిచేపడుతున్నందున మరిన్ని భారి ప్రమాదాలు కోరి తెచ్చుకునే పరిస్థితులు ఎదురైతయని, అంతపెద్ద నిర్మాణం చేపడుతున్నప్పుడు కనీస జాగ్రతలు కూడా తీసుకోక పోవడం ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికైనా నిర్మాణం జరిగే స్థలంలో నిర్మాణం పూర్తయ్యేవరకు తాత్కాలిక కంచె ఏర్పాటు చేసి, ప్రక్కన దారిని చదును చేసి రాకపోకలకు అంతరాయంకలుగకుండా చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు ఇతర సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తున్న కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నేను ఎడల పెద్ద ఎత్తున ఆందోళన తప్పవని కాంట్రాక్టర్ను, ప్రిన్సిపాల్ గారిని ను లేబర్ అధికారులను హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు తొడుపునూరి రమేష్ కుమార్, నూకల మొండి, రాము, ప్రసాద్ రాంబాబు, రాజు, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు రేణుకుంట్ల నరేంద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫామ్స్ మన్నికగా ఉండాలి

స్కూల్స్ ప్రారంభమయ్యేలోపు సిద్దం చేయాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల విధ్యార్థులు సంవత్సరం పాటు ధరించేలా మన్నికగా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నిర్వాహకులకు సూచించారు. స్కూల్లు ప్రారంభమయ్యే లోపు యూనిఫామ్స్ రెడీ చేయాలని పేర్కొన్నారు. గురువారం గంగాధర మండలం రంగారావు పల్లిలో మహిలా శక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సంధర్భంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. యూనిఫామ్స్ కుడుతున్న స్వశక్తి మహిళలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని యూనిఫామ్స్ కుడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. దుస్తులు సంవత్సరం కాలం పాటు మన్నికగా ఉండేలా డబుల్ స్టిచింగ్ చేయాలని సూచించారు. లేకపోతే తొందరగా కుట్లు పోతాయని వివరించారు. యూనిఫామ్స్ తమ పిల్లలవే కుడుతున్నామనుకుని భావించి మంచిగా కుట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనిఫామ్స్‌కు వాడే దారానికి సంబంధించిన ఖర్చులు తాను చెల్లిస్తానని పేర్కొన్నారు. అదేవిదంగా దుస్తులు తీసుకురావడానికి అయ్యే రవాణా ఖర్చులు చెల్లిస్తానని చెప్పారు. స్కూల్స ప్రారంభమయ్యేలోపు యూనిఫామ్స్ రెడీ కావాలని పేర్కొన్నారు. ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విధ్యార్థులకు యూనిఫాంలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కస్తూర్బా, మోడల్ స్కూల్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల విధ్యార్థులు 30,810 మందికి యూనిఫామ్స్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. యూనిపామ్స్ కుట్టే ప్రక్రియ వేగవంతంగా సాగుతున్నదని , ఇందులో స్వశక్తి మహిలలు నిమగ్నమై ఉన్నారని వివరించారు. వారు ఎంతో శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషినల్ డిఆరడిఏ సునీత, డీఎల్‌పిఓ రాంబాబు, తహసీల్దార్ వినయ్ కుమార్, డిపిఎం ప్రవీణ్, ఎంపివో జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక, మట్టి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

తాసిల్దార్ సుమన్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల పరిధిలోని గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, చెరువుల్లోని మట్టి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ముత్తారం తాసిల్దార్ సుమన్ హెచ్చరించారు. గురువారం ముత్తారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో జెసిబి, ట్రాక్టర్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సుమన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకురెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ ఇసుక, మట్టి రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం ఇవ్వడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని తాసిల్దార్ సుమన్ హెచ్చరించారు.



# పూసపల్లి కుట్ర కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి తదితరులపై ఇల్లందకు పోలీసులు పూసపల్లి కుట్ర కేసును మోపడాన్ని రాష్ట్ర కోశాధికారి రత్నం రమేష్ ఖండించారు. తక్షణమే కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యార్థులపై మోపిన తప్పుడు కేసులను మొత్తం ఎత్తివేస్తామన్నారని, కానీ దానికి విరుద్ధంగా విద్యార్థులపై, విద్యార్థి నాయకులపై తప్పుడు కేసులు బనాయించడం సరికాదన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణలో పిడిఎస్‌యు అగ్రభాగాన నిలిచిన సంగతి జగమెరిగిన సత్యమన్నారు. 1974లో ఏర్పడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం దేశంలో శాస్త్రీయ విద్యా విధానం రూపొందించాలని, కామన్ విద్యావిధానం కోసం పోరాడుతోందన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటికీ అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పట్ల విద్యార్థుల పక్షాన నిలబడి నిస్వార్థంగా పనిచేస్తుందన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి తదితరుపై కావాలని పూసపల్లి కుట్ర కేసు చేర్చడం సరికాదని, తక్షణమే తప్పుడు కేసును ఉపసంహరించుఓకవాలని డిమాండ్ చేశారు. వెంకటరెడ్డి మలిదశ తెలంగాణ ఉద్యమంలో మడప తిప్పకుండా పోరాడారన్నారు. గత ప్రభుత్వం తెచ్చి ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లుకు వ్యతిరేకంగా పోరాడి కేసులపాలయ్యారన్నారు. తప్పుడు కేసునుంచి వారి పేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. అజయ్, కళ్యాణ్, వేణు, కోటి, సంజీవ్‌లు పాల్గొన్నారు.

## సొనాలలో ఘనంగా భౌద్ద పౌర్ణమి వేడుకలు

ప్రజాపక్షం/బోథ్ : ప్రపంచ శాంతి దూత,సత్యాన్వేషకుడు మహా బోధి బుద్ధుని జన్మదినోత్సవం సందర్భంగా గురువారం సొనాల గ్రామం లోని భౌద్ద విహార్ ఆధ్వర్యంలో సొనాల లోని బౌద్ద విహార్‌లో పంచశీల పతాక ఆవిష్కరణ చేసి బుద్ధుని విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బౌద్ద సొసైటీ మండల అధ్యక్షుడు అమృత్ రావు మాట్లాడుతూ బుద్ధుడు చూపిన జ్ఞాన మార్గం, మధ్యమార్గం అష్టాంగ మార్గం ద్వారా ప్రజలు సత్య అన్వేషణ వైపు కొనసాగుతూ కోరికలతో కలిగే దుఃఖలను జయించి సత్యం వైపు ప్రయాణించే ఈ మార్గాలు ప్రపంచానికే ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు భగత్ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మ ణ్, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలోని కౌఠ(బి) గ్రామంలో గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామస్థులు మొదటి రోజు రథ యాత్ర, రెండవ రోజు పచ్చని పందిరి శోభ, మూడవ రోజు గురువారం కళ్యాణం నిర్వహించారు. బాజాభజంత్రీల నడుమ స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతరం హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మేంద్ర స్వామి భక్తులు పాల్గొన్నారు.

## రైతులు కోసం హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు

ప్రజాపక్షం/ఇచ్చోడ : ఖరీఫ్ సాగులో రైతులకు విత్తనాలు, ఎరువుల కొనుగోలులో ఏమైన సమస్యలు, విత్తనాల ఎంపికలో సలహాలు, సూచనల కోసం ప్రత్యేక హెల్ఫ్ లైన్ నంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హెల్ఫ్ లైన్ నంబర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొనారు. నకిలీ, విత్తనాలు, నకిలీ ఎరు వులు, స్టాక్ ఉంచుకుని కృత్రిమ కొరత సృష్టిస్తే 8074812429, 9392779149 ఈ నంబర్లకు సంప్రదించాలనీ సూచిం చారు.

## తొందరపడి విత్తనాలను విత్తుకోవద్దు

ప్రజాపక్షం/ ఇచ్చోడ : ఖరీఫ్‌లో రైతన్నలు తొందరపడి విత్తనాలను విత్తుకోవద్దని, అనుకూలమైన వర్షాలు కురిసిన తరువాత విత్తనాలను విత్తుకోవాలనీ స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఉదయ్ కిరణ్ అన్నారు. గురువారం మండలం లోని గాయిద్‌పల్లి గ్రామంలో రైతు లకు ఖరీఫ్ సీజన్‌లో సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడారు. నకిలీ బీటీ పత్తి విత్తనాల పట్ల జాగ్రత్త వహిం చాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు రైతుల దృష్టికి వస్తే వ్యవసాయ అధికారులక సమాచారం అందించాలనీ సూచించారు. ఖరీఫ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ మండల నూతన అడహక్ కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/చిగురుమామిడి : హుస్నాబాద్ డివిజన్ ప్రెస్‌క్లబ్ అనుబంధ సంఘం సభ్యుల ఆద్వర్యంలో చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో (టియుడబ్ల్యూజే) (ఐజెయు) సభ్యుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. పాత్రికేయుల సమస్యలతో పాటు సంఘం బలోపేతం , నిర్మాణంపై కూలంకశంగా చర్చించారు. అనంతరం మండల నూతన అడహక్ కమిటీని (టియుడబ్ల్యూజే ఐజెయు)హుస్నాబాద్ డివిజన్ ప్రెస్‌క్లబ్ అనుబంధ సంఘం సభ్యులు జేరుపోతుల వెంకటస్వామి, మార్త ప్రకాష్, హుస్నాబాద్ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు ఎండీ రఫీ, హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిల ఆద్వర్యంలో అడహక్ మండల కన్వీనర్‌గా పత్తెం రమేష్, మండల కో కన్వీనర్‌గా గాదె రఘునాథ్ రెడ్డి, సభ్యులుగా బొల్లుమల్ల రాజమౌళి, శేషం నరసింహాచార్యులు, జేరిపోతుల సదానందంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీ ఏర్పాటు చేయుటపై సభ్యుల ఏకాభిప్రాయంతో తీర్మాణం చేశారు. కార్యక్రమంలో పత్తెం శ్రీనివాస్, ముడికె కనకయ్య, ఎనగందుల అశోక్, బోజనపెల్లి సాయిచరణ్, బుల్లి రంజిత్ కుమార్, బొల్లి శ్రీనివాస్, సొన్నాయిల భరత్, అజయ్, అనిల్ పాల్గొన్నారు.

## అన్నదాతలకు అందుబాటులో నాణ్యమైన పత్తి విత్తనాలు

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



ప్రజాపక్షం/ఇచ్చోడ : ఖరీఫ్ సాగులో అన్నదాతల కోసం నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉన్నాయని ఇచ్చోడ వ్యవ సాయ అధికారి కైలాశ్ జాధవ్ అన్నారు. ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉన్న పత్తి విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలనీ, నకిలీ విత్తనాలను విక్రయిస్తే వ్యాపారులపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండల కేంద్రమైన ఇచ్చోడలోని రైతు వేదిక భవనంలో గురువారం సీడ్స్, ఫర్టిలైజర్ దుకాణాల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరు వులకు సంబంధించిన వాటికి తప్పని సరిగా రశీదులు ఇవ్వాలనీ, వీటిని సీజన్ ముగిసే వరకు రైతులు భద్రంగా ఉంచుకోవాలనీ ఆయ న సూచించారు. ప్రస్తుతం అన్ని రకాలకు సంబంధించిన ఎనబై వేల పత్తి విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, రాశీ 659, కావే రి కంపెనీలకు చెందిన పత్తి విత్తనాలు సుమారు పది వేల ప్యాకెట్లు ఉన్నాయని చెప్పారు. నకిలలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దన్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాహసీల్ధార్ తుకారాం, సీఐ బీమేశ్, ఎస్ఐ నరేశ్, వ్యవసాయ సిబ్బంది, సీడ్స్, ఫర్టిలైజర్స్ వ్యాపారులు పాల్గొన్నారు.

## పశుసంచార వాహనాల ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/ధర్మపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూగ జీవాల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 1962 పశు వైద్య సంచార వాహనాల సేవల ద్వారా మూగ జీవాలకు క్షేత్రస్థాయిలో మరింత మెరుగైన వైద్యం అందించాలని 1962 తెలంగాణ స్టేట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బగీష్ మిశ్రా అన్నారు. గురువారం జగిత్యాల జిల్లాలోని 1962 పశు వైద్య సంచార వాహనాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం, జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్‌లతో కలిసి జగిత్యాల, మెట్‌పల్లి, ధర్మపురి వాహనాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల వైద్యానికి ఉపయోగించే అత్యవసర ఔషధాలు, పలు రికార్డులను, పశువుల వైద్యానికి ఉపయోగించే వైద్య పరికరాల పనితీరును పరిశీలించారు. పశువులకు అందిస్తున్న చికిత్సల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకుని సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, పారావేట్ మల్లేష్, పైలట్ సంతోష్, సహాయకులు శివ పాల్గొన్నారు.

## రోడ్డుపై షెడ్డు నిర్మాణం తొలగించాలి




ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ శ్రీ కోదండ రామాలయం ముందు పాత రైల్వే గేట్‌కు వెళ్ళే తారు రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న షెడ్డు నిర్మాణాన్ని తొలగించాలని కాలని వాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం జిల్లా కలెక్టర్, మున్సిపల్, ఆర్ అండ్ బీ కార్యాలయాల్లో పిర్యాదు చేసినట్లు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వెల్లడించారు. రోడ్డుపై షెడ్డు నిర్మాణం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పద్మ, సత్యవతి, అలివేని, రమణ, సునీత, అరుణ, అంజలి, దేవిక, రాధ, హారిక, విజయ, పోషం, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత హత్యకేసును తొందరగా ఛేదించిన పోలీసులు




ప్రజాపక్షం/మెట్ పల్లి : పట్టణంలో ఈ నెల 20 తేది అర్ధరాత్రి జరిగిన హత్య కేసులో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు డిఎస్పి ఉమామహేశ్వర రావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పట్టలనంలో జరిగిన హత్యకు సంబంధించి మృతురాలి కొడుకు సింగం గ్రహిత్ పిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నేరస్తుడు అబ్దుల్ అప్పర్ 29 ను అరెస్ట్ చేసినట్లు డీఎస్పి ఉమామహేశ్వర రావు తెలిపారు. మృతురాలు మమత భర్తతో గొడవపడి విడాకులు తీసుకొని కూతురుతో కలిసి పట్టణంలోని రాంనగర్ లో నివాసముంటుదని, భర్త మరో వివాహం చేసుకొని గల్ఫ్ వెళ్లడన్నారు. నేరస్తుడు కొద్ది సంవత్సరాలుగా మృతురాలు సింగం మమత 38 తో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని ఈ క్రమంలో ఈ నెల 20 తేదీన రాత్రి ఇద్దరి మధ్య జరిగిన గొడవతో మమతను గొంతు నులిమి మైరుతో గొంతు చుట్టూ పురివేసి, కత్తిలో కడుపులో పొడిచి హత్య చేసినట్లు విచారణలో నిందితుడు ఒప్పుకున్నట్లు డిఎస్పి తెలిపారు. నిందుతున్ని కోర్టులో హజరుపరిచి జుడీషయల్ రిమాండ్ కి తరలించిన్నుట్లు డిఎస్పీ తెలిపారు. హత్యకేసును తోందరలోనే ఛేదించిన సిఐ. నవిన్, ఎస్ఐ. చిరంజీవిని, డిఎస్పి అభినందించారు.

## ఇటుకబట్టీలో ఇద్దరు కార్మికుల మృతి

ప్రజాపక్షం/కొత్తపల్లి : ఇటుకబట్టీలో ఇద్దరు కార్మికులు మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో చోటు చేసుకుంది. కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రంలోని నవరంగపూర్ జిల్లా గూడ గ్రామానికి చెందిన విద్యాదర్ బిందానికి ఇద్దరు బార్యలు. బేని, స్వశి లున్నారు. విద్యాదర్ బిందాని చిన్న బార్య స్వశి దగ్గర ఉంటూ విఐఐ ఇటుక కంపెనీలో పనిచేస్తుండగా పెద్ద బార్య బేని (36), కుమార్తె బాబి (18)లు, కొడుకు దసరత్‌లు లక్ష్మి ఇటుక కంపెనీలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. రోజు వారీగా ఈ నెల 22న రాత్రి భోజనం చేసి పడుకున్నారు. గురువారం ఉదయం 5.30 గంటలకు పక్కనే ఉన్న జగన్నాథ్ బిందాని పనికి పోయేందుకు తలుపు తట్టగా కరెంటు షాక్ తగిలింది. దీంతో ఆందోళనకు గురైన స్థానికులు కరెంటు వైర్ కట్ చేసి తలుపు తెరిచి చూడగా బేని, బాబిలు మృతి చెంది ఉన్నారు. భర్త విద్యాదర్ బిందాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.

## కారు బైక్ ఢీకొని ఒకరికి గాయాలు



ప్రజాపక్షం/శంకరపట్నం : మండల పరిధిలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక సమ్మయ్య అను వ్యక్తి తన అవసరాల నిమిత్తం బయటకు వెళ్లి వస్తుండగా గురువారం ఇదే గ్రామంలో కారు ఢీ కొని సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఆముదాలపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక సమ్మయ్య, అనే వ్యక్తి తన సొంత పనుల నిమిత్తం కోసం వెళ్లి వస్తుండగా ఆముదాలపల్లి గ్రామంలో అంబేద్కర్ భవనం ఎదురుగా కారు ఢీకొనడంతో సమ్మయ్య తలకు బలమైన గాయం తగిలి రోడ్డుమీద పడడంతో అది చూసిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ఈఎంటి సతీష్ రెడ్డి పైలెట్ ఖాజా ఖలీల్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స అందించి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## కరెంటు షాక్‌తో ఒకరు మృతి

ప్రజాపక్షం/జమ్మికుంట : ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతిచెందిన సంఘటన జమ్మికుంట మండలం విలాసాగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్ విపరీతమైన గాలివానతో ఇంటికి సంబంధించిన సర్వీసు వైరు లూస్ అయి కిందకు వేలాడింది. దీంతో శ్రీనివాస్(43) గురువారం ఉదయం వాళ్ల ఇంటిలోకి వచ్చే సర్వీసు వైరును వేరే కర్రతో సరి చేసే క్రమంలో సర్వీసు వైరు తెగి ప్రమాదవశాత్తు తన మీద పడి కరెంటు షాక్‌తో అక్కడికక్కడే మరణించాడు, భార్య వేల్పుల మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## బొలెరో, బైక్ ఢీ.. ఒకరి మృతి

ప్రజాపక్షం/వాంకిడి : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమాన గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై వెళుతున్న మహిళ మృతి చెందినట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. కాగజ్‌నగర్ మండలం లైన్ గూడకి చెందిన సీడాం భీంరావు, అతడి తల్లి రుకుం బాయితో కలిసి బుధవారం బండకాస గ్రామంలోని ఆలయానికి వెళ్లారు. తిరిగి రాత్రి ఇంటికీ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఖమాన గ్రామ సమీపంలో రాంగ్ రూట్ లో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న సీడాం రుకుం బాయికి తీవ్ర గాయాలు కాగా ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఇ వాసుదేవ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను తనిఖీ చేయడం జరిగిందని, కళాశాలకు సంబంధించిన సర్వీస్ కనెక్షన్, వాటికి సంబంధించిన జనరేటర్‌ను పరిశీలించామని తెలిపారు. అనంతరం విద్యుత్ కనెక్షన్‌పై కళాశాల ప్రిన్సిపల్ కు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్, ఏఇ సదాశివ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన కేబుల్ టీవీ ఆపరేటర్ బాస్కరి వెంకటేశం కుటుంబానికి గురువారం నస్పూర్, శ్రీరాంపూర్ ఏరియా కేబుల్ టీవీ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. మృతి చెందిన ఆపరేటర్ బాస్కరి వెంకటేశం కుటుంబ సభ్యులు రాజ్యలక్ష్మి, దీపిక, అక్షయలకు కేబుల్ టీవీ అసోసియేషన్ ద్వారా ఆపరేటర్ల నుంచి సేకరించిన 21250 రూపాయలను ఆపరేటర్లు గాండ్ల సత్యం, పంబాల తిరుపతి, రాజేశంలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి ఆపరేటర్ వెంకటేశం మృతి చెందడం బాధాకరమన్నారు. ఆపరేటర్ గానే కాకుండా సిటీకేబుల్ కెమెరామెన్‌గా, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ అందరితో కలివిడిగా ఉంటూ మంచి పేరు గాంచారని తెలిపారు.

# రక్తదానంతో అపారమైన మానవీయత



ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి : రక్తదానం చేయడం, రక్తదాతలతో చేయించడంతో అపారమైన మానవీయత దాగి ఉందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అన్నారు. రక్తదానం చేయడం, చేయించడంతో పాటు కరోనా విపత్కర సమయంలో తన ఆటోలోనే అంబులెన్స్‌గా మార్చి 103 రోజులు కరోనా పేషంట్లకు ఉచితంగా రవాణా సదుపాయం కల్పించడంతో పాటు భోజన వసతి కల్పించిన జగిత్యాలకు చెందిన సామాజిక సేవకులు చింత సుధీర్ హైదరాబాద్‌కు చెందిన సంస్థ ఇటీవల మహా మయూరా సేవా అవార్డు అందించిన సందర్భంగా గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సుధీర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానంతో ఒకరికి ప్రాణదానం చేసినట్లవుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం ఆపదలో సాయం చేసినట్లేనని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొట్టమొదటి సారిగా ఒక సామాన్య వ్యక్తి 6వేలకు పైగా రక్తదానాలు చేయించి, తాను స్వయంగా 54సార్లు రక్తదానం చేసిన సుధీర్ సమాజంలో ఆదర్శంగా నిలిచాడని కిషన్ రెడ్డి కొనియాడారు. కృత్రిమంగా దొరకని రక్తాన్ని దానం చేయడమంటే వారు జీవితంలో రాణిస్తారనే దానికి సంకేతమన్నారు. ఉదారతతో రక్తదానం అభాగ్యులకు ప్రాణదానం లాంటిదని చెబుతూ యువత రక్తదానం చేయడానికి చైతన్యం తీసుకువస్తున్న సుధీర్‌ను సన్మానించుకోవడం బాధ్యత అని కిషన్ రెడ్డి అన్నారు. సుధీర్‌తో కేక్ కట్ చేయించగా పాత్రికేయులు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ద్యావర సంజీవ రాజు, కళాశ్రీ గుండేటి రాజు, తిరునగరి శ్రీనివాస్, పెండెం మహేందర్, పిస్క సంపత్, కొంకటి మహేంద్ర నాథ్, ఆముధ లింగారెడ్డి, రోజా, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. రమణీయం.. శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం



ప్రజాపక్షం/చిగురుమామిడి : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా వెంకటేశ్వరుడి కళ్యాణంను ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శేషం సత్యనారాయణ ఉదయం నుంచి స్వామివారికి స్వస్తి పుణ్యాహవచనం, పట్టాదివాసం, ధ్వజారోహణం, తదితర పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను అందంగా పూలమాలతో అలంకరించారు. స్వామివారికి ఆలయ ఈవో కొండపర్తి రాజ్‌కుమార్, పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితులు శేషం మధుసూధనాచార్యులు, శ్రీనివాస చార్యులు, నవీన్ కుమార్, ఆచార్యులు రఘు కిరణాచార్యులు, మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కల్యాణాన్ని తిలకించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని , వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవెంకటేశ్వర మూల విరాట్, చిత్రపటంతో ముద్రించిన స్టిక్కర్లను ఆవిష్కరించారు. కల్యాణానికి హాజరై భక్తులకు కొండ చక్రపాణి విజయ దంపతులు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, ఎంపిటిసి సభ్యుడు మెడబోయిన తిరుపతి, ఆలయ చైర్మన్ గందె సంపత్, కమిటీ సభ్యులు, కార్యనిర్వాహణ అధికారి బూట్ల కవిత, ఆలయ కమిటీ సభ్యులు, బొల్లబత్తిని మహేష్, తాళ్లపల్లి కిరణ్ కుమార్, మంతెన మహేందర్, శ్రీమూర్తి శ్రీనివాస గుండెకారి వేణుమాధవ్ , బొల్లం వెంకటలక్ష్మి కనకయ్య, భక్తులు డీజె రాజు, మేదర్ శ్రీను, నిజాం శ్రీనివాస్, డాక్టర్ దేవేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ప్రత్యేక నిఘా




ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కాగజ్ నగర్ రూరల్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు కాగజ్ నగర్ రూరల్ అల్లం రాంబాబు తెలిపారు. జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని కాగజ్ నగర్ రూరల్, ఈస్ గాం, దహెగాం, పెంచికల్పేట్ సిబ్బంది అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. అమాయక రైతులను మోసం చేస్తూ అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారని, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం ద్వారా సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారని వెల్లడించారు. లైసెన్సులు లేకుండా దుకాణాలను నడిపినా, రికార్డులను సరైన పద్ధతిలో మెయింటైన్ చేయకపోయినా, నకిలీ విత్తనాలను విక్రయించినా యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు, సరైన సమాచారం ప్రింట్ చేయని ప్యాకెట్ విత్తనాలకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే నిర్భయంగా రూరల్ సిఐ 8712670508 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని అన్నారు.

## మహిళల రక్షణ, భద్రత షీ టీం కర్తవ్యం




ప్రజాపక్షం/నస్పూర్ : మహిళల రక్షణతో పాటు వారి భద్రత షీ టీం యొక్క ప్రథమ కర్తవ్యమని మంచిర్యాల షీ టీం సభ్యులు తెలిపారు. సిసిసి నస్పూర్ లోని కెజిఎ డిఫెన్స్ అకాడమీ యందు విద్యార్థిని, విద్యార్థులకు గురువారం షీ టీం అవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలలో ఫెయిల్ అయితే ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. సైబర్ నేరాల గురించి వివరించి ఆ విధమైన నేరాలకు గురైనప్పుడు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఆకతాయిల నుండి మహిళలు, బాలికలకు ఏవైనా వేధింపులకు గురైనప్పుడు మహిళలు రామగుండం షి టీమ్ నంబర్ 6303923700లో సంప్రదించాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సిబ్బంది, కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, అకాడమీ కోచ్‌లు కుమార్, దేవేందర్, వ్యాసాల రమేష్, వంశీ, విప్లవ్, సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



ప్రజాపక్షం/శంకరపట్నం : మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో గురువారం నుంచి 25 వరకు శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగా వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణతో పూజలు నిర్వహించనున్నారు. ఇక్కడ ప్రతి యేటా వైశాఖ శుద్ధ ఏకాదశి నాడు శ్రీసీతారామ చంద్ర స్వామి విగ్రహాలను ప్రతిష్టించి వైశాఖ శుద్ధ బహుళ పాడ్యం వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహిచనున్నారు. ఈ నెల 23న శకట ఉత్సవం, 24న రత ప్రతిష్ఠ, 25న రథోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సంతానం లేని వారికి గరుడ ముద్దులు ప్రసాదంగా తీసకుంటే సంతానం కలుగుతుందని ఇక్కడి భక్తుల విశ్వాసం. ప్రతి సంవత్సరం చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు, ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకుంటారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ జరపాలి



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మహాత్మాగాంధీ ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ పై విచారణ జరపాలని ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నాయకుడు గుర్రపురాములు ఆరోపించారు.గురువారం ఎంపీడీవో సత్తయ్యకు వినతి పత్రం అందించిన లేఖలో పేర్కొన్నారు.గిద్దచెరువు కట్ట మైసమ్మపండుగ పేరుతో ఉపాధి హామి కూలీల వద్ద ఒక్కొక్కరివద్ద రెండువందలు వసూలు చేసినట్లుగా లేఖలో తెలిపారు.అంతేకాకుండా తీసిన మట్టిని అమ్ముకుంటున్నాడని రాములు అన్నారు.దీనిపై ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్‌ను వివరణ కోరగా ప్రతిఏటా కూలీలు మైసమ్మ గుడివద్ద పండుగ జరుపుకుంటారని ఈ విషయంపై నాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.మట్టి విషయంలో మాత్రం రైతులకు ఉచితంగానే సరఫర చేస్తానని రవాణా చార్జీలు మాత్రం రైతులే చెల్లించుకుంటారని అన్నారు.దీనిపై కొంత మంది నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని వివరించారు.ఎంపీడీవో సత్తయ్యతో ప్రజాపక్షం మాట్లాడగా ఉపాధికూలీలపై ఎలాంటి డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పండుగ నిర్వహణలో ఫీల్డ్ అసిస్టెంట్ జోక్యం కల్పించుకోవద్దని నరేష్‌పై విచారణ తీసుకుంటానని నిజనిర్ధారణలో వాస్తవాలు అవాస్తవాలు బయటపడతాయని అన్నారు.

## యువకుని బలవర్మరణం



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన న్యాలపల్లి తరుణ్(22) బలవర్మరణానికి పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది.గురువారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరి వేసుకున్నట్లు సమాచారం.న్యాలపల్లి జ్యోతిశ్రీనివాస్ దంపతుల చిన్న కుమారుడైన తరుణ్ గత కొంతకాలంగా ఉపాధిలేక మనస్థాపంతో ఉన్నట్లు సమాచారం.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి నేరుగా తీసుకురండి

ప్రజాపక్షం/బైంసా : బైంసా పురపాలక సంఘం పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నాతన దృష్టికి నేరుగా తీసుకు రావాలని బైంసా మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ అన్నారు.గురువారం స్థానికంగా తన చాంబ ర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.బైంసా పురపాలక సంఘంలో మున్సిపల్ కమిష నర్,బిల్ కలెక్టర్లు అవినీతి నిరోధక శాఖ అధికారుల వలకు చిక్కడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు గురు వారం ప్రత్యేక సమావేశం నిర్వహించి కార్యాలయ నిత్య కార్యకలాపాలపై ఆరా తీయడం జరిగిందని అన్నారు.పదే ళ్లుగా బైంసా పురపాలక సంఘంలో ఎలాంటి అవినీతి,అక్ర మాలు జరగకుండా పకడ్బందీ ప్రణాళికతో సుస్థిర పాలనను అన్ని సామాజిక వర్గాలకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి పట్టణంలోని అన్ని ప్రాంతాలలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.బుధవారం బైంసా మున్సిపల్ కమిష నర్,బిల్ కలెక్టర్ లు అవినీతి నిరోధక శాఖ అధికారుల వలకు చిక్కడం తనను ఎంతగానో బాధించిందని వాపోయారు.పురపాలక సంఘ కార్యాలయంలో శాఖ పరమైన ఎలాంటి పనులున్నా నేరుగా తనకు సంప్రదించి సదరు పను లను చేయించుకోవాల్సిన బాధ్యత పట్టణ ప్రజలపై ఉందని చెప్పారు.ముఖ్యంగా ఇంటి నిర్మాణ అనుమతులు అసెస్ మెంట్,ముటేషన్,ట్రేడ్ లైసెన్స్ ల జారీ,పారిశుద్ధ్య పనులు ఇతరత్రా ఎలాంటి పనులున్నా తన దృష్టికి తీసుకొస్తే అధికా రిక నియమ నిబంధనల ప్రకారం ఆ పనులు అయ్యేలా కఠిన మైన రీతిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని.అన్నారు.



మున్సిపల్ కమిషనర్,బిల్ కలెక్టర్ లు కార్యా లయంలో సంబంధం లేకుండానే వ్యక్తిగ తంగా సదరు ఇంటి నిర్మాణదారులనికి తగిన విధంగా నగదు డిమాండ్ చేసి పట్టపద్ధారని వివరించారు. స్థానిక సానిటరీ ఇన్స్పెక్టర్ ఇంకొంతమంది సిబ్బంది కూడా పారిశుద్ధ్య పనుల విషయంలో అవకతవకలకు పాల్పడు తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంలో కూడా సానిటరీ పై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే సదరు ఇద్దరు ఉద్యోగుల వ్యవహారాలపై సీడీఎంఏ, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. బైంసా పురపాలక సంఘ కార్యాలయంలో ఎవరు ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠి నమైన చర్యలు ఉంటాయన్న విషయాన్ని గుర్తించాలన్నారు.

## వీర భద్రయ్యకు ఘనంగా నివాళులు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణం కు చెందిన ప్రముఖ రైస్ మిల్ వ్యాపార వేత్త, రైస్ మిల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొమురవెల్లి వీరభద్రయ్య ఇటీవల మృతిచెందగా, గురువారం నాడు జరిగిన పెద్దకర్మ కార్యక్ర మంలో కుటుంబ సభ్యులు, రైస్ మిల్లర్స్ నాయ కులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన చిత్రపటం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ ప్రాంతంలో ఇండస్ట్రీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొని యాడారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్ర మంలో రైస్ మిల్లర్స్ , ఆర్యవైశ్య సంఘ నాయ కులు, రైస్ మిల్ కార్మికులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ : పెద్దపల్లి పట్టణంలో శివరాత్రి రోజు జరిగిన అగ్ని ప్రమాదం లో మూడు షాపులు దగ్ధమైనాయి. ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి అసోసియేషన్ తరపున సేకరిం చిన మొత్తం ఆర్థిక సహాయాన్ని ముగ్గురు షాపుల యజమానులకు అందజేయడం జరిగిందని అధ్య క్షులు, ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ సంద ర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్క వ్యాపారస్తులకు పేరుపే రునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమల్ కిషోర్ శారదా, ఉపాధ్యక్షులు మాడురి వినోద్ కుమార్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్, మిట్టపల్లి మధునయ్య, హైటెక్ శ్రీనివాస్,కట్ట సదా నందం మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు...



ప్రజాపక్షం/కుంటాల : నకిలీ విత్తనాలు,ఎరు వులు విక్రయాలు జరిపితే కఠినచర్యలు తీసుకుం టామని ఏ.డి.ఏ టెక్నికల్ విద్యాసాగర్,బైంసా ఏడిఏ వీణ అన్నారు.గురువారం మండలంలోని కల్లూరు గ్రామంలో దత్తాద్రి ఎరువుల దుకాణంలో తనిఖీ నిర్వహించారు.రికార్డులు,ఎరువులు పరిశీ లించారు,లూజు విత్తనాలు ఎవరు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఫర్టి లైజర్ షాప్ యజమానుల నుండి రసీదులు అందించాలని స్పష్టం చేశారు.విత్తనాలు మొలకె త్తక రైతులు నష్టపోతే ఆ బిల్లుల ద్వారా నష్టపరి హారం పొందే అవకాశం ఉంటుందన్నారు.నకిలీ విత్తనాలు,లూజ్ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై సంబంధిత వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.రైతులు కూడా వాటిని కొనుగోలు చేయొ ద్దని సూచించారు.ఈ తనిఖీలో ఏవో సోమ లింగ రెడ్డి,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లాల రద్దు ఆలోచన సమంజసం కాదు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా కేంద్రంలో అడ్వకేట్ జగన్ మోహన్,బిఎస్పీ జిల్లా ఇంచార్జీ మీడియాతో మాట్లాడుతూ పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేసే ఆలోచన కమిటీ వేస్తా అనడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,విరమించుకుకోవా లని,అన్నారు. నిర్మల్ జిల్లా,జిల్లాలు రద్దు చేస్తే ప్రజా ఉద్యమాలు చేపడతామని అన్నారు.గత ప్రభుత్వం హయంలో పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాలను కేసీఆర్ మీద ఉన్న కోపంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రద్దు చేస్తానని కమిటీ వేస్తానని ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు.ఇది సరైన విధానం కాదని అన్నారు.కోట్ల రూపాయలు ప్రజాధ నాన్ని వెచ్చించి జిల్లా కార్యాలయాలు ఫర్నిచర్ ఏర్పాటు చేశారని జిల్లాల రద్దు చేస్తే కోట్లాది రూపయలు వృధా అయిపోతాయని అన్నారు.ఎంతోమంది ప్రజలకు నష్టం జరుగుతుందని ఉద్యోగులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.చిన్న రాష్ట్రాల వల్ల చిన్న జిల్లాల



వల్ల సుపరిపాలన జరిగి అభివృద్ధి తొందరగా చెందుతుం దని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారని అన్నారు.ప్రభుత్వాలు మారొచ్చు కానీ ప్రజ లకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ నష్టం చేసే విధంగా ఉండకూడదని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మార్కు ఉండకూడదు అనుకుంటే,గత ప్రభుత్వం చేసిన తప్పు విధానాలు చేయికుండా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.ఒక వేళ జిల్లాలు రద్దు చేస్తే సహిం చేది లేదని ప్రజల కొరకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధ మని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేశ్వర్, జిల్లా మహిళ కన్వీనర్ ఎస్.కె లక్ష్మి ,నియోజకవర్గ నాయ కులు కాంతం సాగర్, రాధిక పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

ప్రజాపక్షం/ఖానాపూర్ : ఆదివాసి హత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ అన్నారు. ఖానాపూర్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ. ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్ట్, ప్రభుత్వం గత ఐదు నెలలుగా, చత్తీస్గఢ్ అడవి ప్రాంతాల్లో, ఆపరేషన్ కగార్ పేరుతో 120 మందికి పైగా గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్లు హత్య చేసిందని, ఈ హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గిరిజన మహిళలు, పసిపిల్లలను, క్రూరంగా కాల్చిచంపింది. బిజెపి ప్రభుత్వం 2024 చివరి వరకు, దేశంలో మవోయిస్టు పార్టీ, విప్లవ సంస్థలు లేకుండా చేస్తానని, ప్రకటించిందని గుర్తు చేశారు. విప్లవ సంస్థ లను నిషేధించి, అర్బర్ నక్సలైటర్ల పేరుతో, ఎన్ఐఏ,



యుఏపిఏ, కేసులు పెట్టి జైలుకు పంపి బాధిస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఆర్థిక అసమానతలు, దోపిడీ, పీడనా, ఉన్నంతకాలం విప్లవ సంస్థలు, విప్లవ ఉద్య మాలు, ఉంటాయని, ఎవరు అంతం చేయలేరని అన్నారు. ఈ సమావేశంలో, సిపిఐ ఎంఎల్ న్యూడెమో క్రసీ పార్టీ డివిజన్ నాయకులు, దుర్గం లింగన్న, గోనే స్వామి, గూట్ల ప్రసాద్, రేగుల గంగన్న, గోవుశేఖర్, మల్లక్క, తదితరులు ఉన్నారు.

## యువత శక్తి సామర్థ్యాలను వెలికి తీయడానికె దోస్తి మీట్



ప్రజాపక్షం/కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీయడానికి మండల స్థాయిలో నిర్వహిస్తున్న దోస్తి మీట్ కార్యక్రమంలో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలో ఎస్సై ఆంజనేయులు, కబడ్డీ వాలీబాల్ పోటీ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత శక్తి సామర్థ్యా లను వెలికి తీయడానికి చెడు అలవాట్ల వైపు దారిమల్ల కుండా ఉండడానికి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థా లపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి మండల స్థాయిలో కబడ్డీ వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని ఈ పోటీలో గెలుపొందిన జట్లకు తదుపరి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దోస్త్ మీట్ క్రీడా పోటీలో యువతీ యువకులు క్రీడాకా రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఇది వరకు నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో 120 మంది వరకు యువత, విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందుతున్నారని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువ తలో విశేషమైన స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జగన్, విశాల్ రాజ్, పోలీస్ సిబ్బంది యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## లారీ కారు ఢీ.. కొడుకు మృతి.. తండ్రికి తీవ్రగాయాలు



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగి త్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ ఆలయ సమీపంలో గురువారం తెల్ల వారుజామున లారీ కారును ఢీకొట్టిన ఘటనలో కారులో ఉన్న తండ్రి,క కొడుకులలో కొడుకు అక్కడికక్కడే మరణించగా, తండ్రి తీవ్రగా యాల పాలైనట్లు పోలీసులు తెలిపారు. మెట్‌పల్లి సిఐ నవీన్ కుమార్ వెల్లడించిన వివరాల మేరకు మహాజన్ శివరామకృష్ణ, కొడుకు మహాజన్ సాయి, అక్షయ్ మెట్‌పల్లికి చెందిన వారు కాగా, ఎంసెట్ కౌన్సిలింగ్ నిమిత్తం హైదరాబాద్ వెళ్లి మెట్‌పల్లి తిరుగుప్ర యాణం అయ్యారు. గురువారం తెల్లవారుజామున గండి హను మాన్ టెంపుల్ సమీపంలో సిమెంట్ లోడుతో నిజామాబాద్ వైపు వెళ్తున్న లారీని లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తతో నడపడంతో ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన మహాజన్ శివరామకృష్ణ తీవ్రగాయాలు కాగా ఆయన కొడుకు మహాజన్ సాయి అక్షయ్(18) అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ పేర్కొ న్నారు. శివరామకృష్ణ భార్య మహాజన్ శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నవీన్ తెలిపారు.

## ఆసుపత్రిలలో నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : జిల్లాలోని ఆసుపత్రులు, వైద్య కళా శాలలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సంచాలకులు/ వరంగల్ హెచ్.ఆర్.డి. రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలను విద్యుత్ అధికారులతో కలిసి బుధవారం తనిఖీ చేయడం జరిగిందని, సింగరేణి ప్రభుత్వ వైద్య కళాశాలలో 320 కేవిఏ జనరేటర్ అందుబాటులో ఉందని, ఏదైనా సాంకేతిక ఇబ్బంది వల్ల విద్యుత్ సరఫరా అవాంతరం ఏర్ప డినప్పుడు జనరేటర్ ను ఉపయోగిస్తున్నట్లు వైద్య కళాశాల వర్గాలు తెలిపారన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యుత్ సరఫరాకు సంబంధించి సమస్య ఉంటే విద్యుత్ అధికారులతో సంప్రదించడానికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేస్తున్నామని, నిరంతరాయంగా విద్యుత్ సర ఫరా చేయడం జరుగుతుందని, రోగులకు ఎటువంటి ఇబ్బంది కల గకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య...



ప్రజాపక్షం/బైంసా : మండలంలోని మాటేగాం గ్రామంలో మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివ రాల ప్రకారం నల్లోల లక్ష్మణ్(30) గత మూడు నెలల క్రితం బతుకుదెరువు కోసం లోకేశ్వరం మండల బిలోల నుంచి వచ్చి కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తు న్నాడు.కొన్ని రోజులుగా మద్యానికి బానిసై మద్యం మత్తులో ఉరివే సుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.